# తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాలలోని ప్రత్యేక వర్గాల ఉప వర్గీకరణ- డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ (ఏక సభ్య కమిషన్) నివేదికపై ప్రకటన

ఎస్సీ కులాల ఉప వర్గీకరణపై గౌరవ సుప్రీంకోర్టు భారత రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును అమలు చేసేందుకు దేశంలోనే మిగతా రాష్ట్రాల కంటే ముందుగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎస్సీ రిజర్వుడు కేటగిరీలో ఉప వర్గీకరణపై పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం వర్సెస్ దవిందర్‌సింగ్ అండ్ అదర్స్ (సివిల్ అప్పీల్ నెం.2017/2011 తేదీ.01.08.2024) కేసులో తీర్పు వెలువరించింది. అదే రోజున.. 2024 ఆగస్ట్ 1వ తేదీన ఇదే శాసన సభలో రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేసింది. ఎస్సీ వర్గీకరణ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రకటన చేసింది.

ఎస్సీల వర్గీకరణ అమలు చేసే బాధ్యతను మా మిత్రులు మా మంత్రి వర్గ సహచరులు.. మేమందరం తీసుకుంటామని అదే రోజున ఎస్సీ సోదరులకు మాట ఇచ్చాం. ఈ ప్రక్రియలో భాగంగా న్యాయ పరమైన ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం అప్పటి నుంచే కార్యాచరణ చర్యలు చేపట్టింది.

గౌరవ సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును అధ్యయనం చేయటం ఈ తీర్పుతో ముడిపడి ఉన్న వివిధ అంశాలను జాగ్రత్తగా పరిశీలించి ముందుకు వెళ్లే మార్గాలను సూచించటంతో పాటు అవసరమైన సిఫారసులు చేయాలని కోరుతూ 2024 సెప్టెంబర్ 12వ తేదీన నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి అధ్యక్షతన మంత్రులు శ్రీ దామోదర రాజనర్సింహ, శ్రీ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శ్రీ పొన్నం ప్రభాకర్, శ్రీమతి డి.అనసూయ సీతక్క, ఎంపీ శ్రీ మల్లు రవి సభ్యులుగా కమిటీని నియమించింది. కమిటీ పలు దఫాలుగా సమావేశమై విస్తృతంగా చర్చలు జరిపింది. ఇతర రాష్ట్రాల్లోనూ ఎస్సీల ఉప కులాల వర్గీకరణ అమలు తీరును అధ్యయనం చేసేందుకు సీనియర్ అధికారుల

బృందాన్ని పంజాబ్, హర్యానా, తమిళనాడు రాష్ట్రాలకు పంపించింది. సుప్రీంకోర్టు తీర్పు అమలుకు అనుసరించాల్సిన విధానాలపై రాష్ట్ర న్యాయ శాఖ కార్యదర్శి రాష్ట్ర అడ్వకేట్ జనరల్ నుంచి న్యాయ సలహాను స్వీకరించింది. విస్తృత సమావేశాలు, సంప్రదింపుల అనంతరం వర్గీకరణపై లోతైన అధ్యయనం కోసం ఏకసభ్య న్యాయ కమిషన్ వేయాలని కమిటీ సిఫారసు చేసింది.

కమిటీ సిపారసు ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం 2024 అక్టోబర్ 11వ తేదీన డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్‌గారి అధ్వర్యంలో ఏక సభ్య న్యాయ కమిషన్‌ను (జీవో నెం 8) ఏర్పాటు చేసింది. 60 రోజుల వ్యవధిలో కమిషన్ తమ నివేదికను అందించాలని అందులో నిర్దేశించింది. గడువులోగా ఈ ప్రక్రియ పూర్తి కానందున 2025 జనవరి 11 వ తేదీన మరో 30 రోజుల పాటు.. అంటే ఫిబ్రవరి 10వ తేదీ వరకు ఈ కమిషన్ గడువును ప్రభుత్వం పొడిగించింది.

కమిషన్ విధి విధానాలు

- ★ తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ కులాలు, ఉప కులాల హేతుబద్ధమైన వర్గీకరణకు అందుబాటులో ఉన్న జనాభా గణన సమాచారాన్ని పరిగణనలోకి తీసుకొని శాస్త్రీయ పద్ధతిలో చేపట్టాలి.
- ★ ఎస్సీల్లోని వివిధ ఉప సమూహాల మధ్య ఉన్న అంతరాలను గుర్తించేందుకు సమగ్ర అధ్యయనాలు నిర్వహించాలి. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు, విద్యా సంస్థల్లో ప్రవేశాల్లో తగినంత ప్రాతినిధ్యం లేకపోవడంపై దృష్టి పెట్టాలి.
- ★ ఎస్సీల్లోని ఉప సమూహాల మధ్య సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యాపరంగా వెనుకబాటుతనానికి సంబంధించిన వివిధ కోణాలను పరిశీలించాలి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ కులాల ఉప వర్గీకరణను సమర్థవంతంగా అమలుచేసే విధానాన్ని గుర్తించాలి.
- ★ రిజర్వేషన్ ప్రయోజనాలను షెడ్యూల్డ్ కులాల్లోని వివిధ ఉప సమూహాలకు పంపిణీ చేసేందుకు చేపట్టాల్సిన ఇతర చర్యలను సూచించాలి.

2024 నవంబర్ 11వ తేదీన విచారణ కమిషన్ బాధ్యతలు స్వీకరించింది. 13.11.2024న కమిషన్ ఆఫ్ ఇంక్వైరీ రూల్స్ 1968లోని 4(1) (బి) కింద నోటిఫికేషన్ జారీ చేసింది. కమిషన్‌కు అప్పగించిన విధి విధానాల ప్రకారం ప్రజల నుంచి అభిప్రాయాలను స్వీకరించింది. 2024 డిసెంబర్ 4 నుంచి, 2025 జనవరి 3 వ తేదీ వరకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో కమిషన్ పర్యటించింది. మెదక్ రంగారెడ్డి, నల్గొండ, ఖమ్మం, హైదరాబాద్, కరీంనగర్, వరంగల్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, ఆదిలాబాద్.. పది పూర్వ జిల్లాలను సందర్శించి ప్రజల నుంచి విజ్ఞప్తులను స్వీకరించింది. ప్రజల అభిప్రాయాలను నేరుగా అడిగి తెలుసుకుంది. కొన్ని జిల్లాల్లో ఎస్సీ ఆవాసాలను సందర్శించింది.

ఈ పర్యటనల సందర్భంగా ప్రజల నుంచి మొత్తం 4750 విజ్ఞప్తులను కమిషన్ స్వీకరించింది. వీటితో పాటు కొందరు వ్యక్తిగతంగా అర్జీలు అందించారు. కొందరు హైదరాబాద్‌లోని విచారణ కమిషన్ కార్యాలయానికి మెయిల్ ద్వారా పంపించారు. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ ద్వారా మొత్తం 8681 విజ్ఞాపనలను కమిషన్ అందుకుంది.

వీటితో పాటు ఎస్సీల (59 కులాలు) జనాభా, అక్షరాస్యత, ఉపాధి, విద్యా సంస్థలలో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు, ఆర్థిక సహాయం మరియు రాజకీయ ప్రాతినిధ్యాలకు సంబంధించిన డేటాను అన్ని ప్రభుత్వ విభాగాల్లు, గ్రాంట్-ఇన్-ఎయిడ్ సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థల నుంచి విచారణ కమిషన్ సేకరించింది.

వీటన్నింటితో పాటు వివిధ సంస్థలు, సంఘాలు ఇచ్చిన వినతి పత్రాలను, అన్ని విభాగాల నుంచి అందిన సమాచారాన్ని కమిషన్ క్షుణ్ణంగా పరిశీలించి తమ నివేదికను తయారు చేసింది. కేవలం 82 రోజుల వ్యవధిలో ఫిబ్రవరి 3వ తేదీన కమిషన్ తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది.

కమిషన్ సమర్పించిన 199 పేజీల నివేదికలో ఎస్సీల్లోని 59 కులాలపై వివరణాత్మక చర్చను పొందుపరిచింది.

**కమిషన్  ప్రధాన సిఫారసులు:**

1. ఎస్సీలకు చెందిన 59 కులాలను I, II, III మూడు గ్రూపులుగా విభజించాలని కమిషన్ సిఫారసు చేసింది. (గ్రూపుల వారీగా ఎస్సీ కులాల పూర్తి వివరాలు అనెక్జర్‌లో పొందుపరచనైనది)

| కేటగిరీ | గ్రూప్ పేరు | కులాల సంఖ్య | జనాభా శాతం (2011 జన గణన ప్రకారం) | సిఫారసు చేసిన రిజర్వేషన్ శాతం |
|---|---|---|---|---|

| | | | | |
|---|---|---|---|---|
| గ్రూప్ - I | సామాజికంగా, ఆర్థికంగా మరియు విద్యా పరంగా అత్యంత వెనుకబడిన/ పట్టించుకోని షెడ్యూల్డ్ కులాలు | 15 | 3.288 | 1 |
| గ్రూప్ – II | మధ్యస్థంగా లబ్ధి పొందిన షెడ్యూల్డ్ కులాలు | 18 | 62.748 | 9 |
| గ్రూప్ – III | మెరుగైన ప్రయోజనం పొందిన షెడ్యూల్డ్ కులాలు | 26 | 33.963 | 5 |
| మొత్తం | | 59 | 100 | 15 |

2. ఉద్యోగ ఖాళీలను క్రమబద్ధంగా మరియు సమాన పద్ధతిలో భర్తీ చేయడానికి కమిషన్ ప్రిఫరెన్షియల్ మోడల్‌ను ప్రతిపాదించింది. గ్రూప్ I లో నోటిఫై చేయబడిన మరియు భర్తీ చేయని ఖాళీలను తదుపరి ప్రాధాన్యత గ్రూప్ అంటే గ్రూప్- II ద్వారా భర్తీ చేయాలి. గ్రూప్- II లో భర్తీ చేయని ఖాళీలను గ్రూప్-III ద్వారా భర్తీ చేయాలి. అన్ని గ్రూపులలో తగిన అభ్యర్థులు అందుబాటులో లేకపోతే భర్తీ చేయని ఖాళీలను క్యారీ ఫార్వర్డ్ చేయాలి.

3. ఎస్సీ కులాలకు రోస్టర్ పాయింట్లను కమిషన్ ఈ విధంగా సిఫారసు చేసింది.

| గ్రూప్ పేరు | ప్రతిపాదిత రోస్టర్ పాయింట్లు |
|---|---|
| గ్రూప్- I | 7 |
| గ్రూప్- II | 2,16,27,47,52,66,72,87,97 |
| గ్రూప్- III | 22,41,62,77,91 |

4. క్రీమీ లేయర్ ప్రవేశపెట్టాలని కమిషన్ సిఫారసు చేసింది. ఎమ్మెల్యేలు, ఎంపీలు, జెడ్పీ ఛైర్‌పర్సన్లు, మేయర్లు తదితర ప్రజా ప్రతినిధులతో పాటు గ్రూప్ I సర్వీసుల్లో ఉన్న వారిని, ఇలాంటి స్థానాల్లో ఉన్న వారిని క్రీమీ లేయర్‌గా పరిగణించాలని సూచించింది. ఈ వ్యక్తుల రెండో తరం రిజర్వేషన్ల ప్రయోజనాన్ని పొందకుండా మినహాయించేలా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొంది.

జస్టిస్ షమీమ్ అక్తర్ గారి నేతృత్వంలోని ఏక సభ్య న్యాయకమిషన్ ఇచ్చిన సిఫారసులను పరిశీలించిన ప్రభుత్వం పైన పేర్కొన్న వాటిలో 1, 2 మరియు 3 సిఫారసులను ఆమోదించింది. రిజర్వేషన్ల పరిధి నుండి క్రీమీ లేయర్‌ను మినహాయించడానికి సంబంధించిన 4వ నంబర్ సిఫారసును తిరస్కరించింది.

ఎస్సీ వర్గీకరణకు కమిషన్ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా తదుపరి చర్యలు చేపట్టేందుకు మా ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. ఎస్సీ కులాల వర్గీకరణకు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వారికి మేలు జరుగుతుందని ప్రభుత్వం ఆశిస్తుంది.

ఎ.రేవంత్ రెడ్డి

ముఖ్యమంత్రి, తెలంగాణ

| గ్రూప్ – II | | | | |
|---|---|---|---|---|
| వరుస సంఖ్య | కులం | కులం పేరు | జనాభా | మొత్తం షెడ్యూల్డ్ కులాల జనాభాలో శాతం |
| 1 | 5 | అరుంధతీయ | 107 | 0.002 |
| 2 | 10 | బైండ్ల | 13082 | 0.251 |
| 3 | 14 | చమర్, మోచి, ముచి, చమర్-రవిదాస్, చమర్-రోహిదాస్ | 17068 | 0.327 |
| 4 | 15 | చంబర్ | 632 | 0.012 |
| 5 | 16 | చండాల | 64 | 0.001 |
| 6 | 18 | దండాసి | 86 | 0.002 |
| 7 | 20 | డోమ్, డోంబరా, పైడి, పానో | 1926 | 0.037 |
| 8 | 21 | ఎల్లమ్మల్వార్, ఎల్లమ్మలవాండ్లు | 504 | 0.010 |
| 9 | 23 | గోడారి | 208 | 0.004 |
| 10 | 28 | జాంబువులు | 108 | 0.002 |
| 11 | 31 | మాదిగ | 3233642 | 61.967 |
| 12 | 32 | మాదిగ దాసు, మష్తీన్ | 1663 | 0.032 |
| 13 | 51 | పామిడి | 51 | 0.001 |
| 14 | 52 | పంచమ, పరియ | 63 | 0.001 |
| 15 | 54 | సమగర | 1046 | 0.020 |
| 16 | 57 | సింధోల్లు (చిందోల్లు) | 3872 | 0.074 |
| 17 | 58 | యాటల | 163 | 0.003 |
| 18 | 59 | వల్లువన్ | 92 | 0.002 |
| **మొత్తం** | | | **3274377** | **62.748** |

| గ్రూప్ – III | | | | |
|---|---|---|---|---|
| వరుస సంఖ్య | కులం | కులం పేరు | జనాభా | మొత్తం షెడ్యూల్డ్ కులాల జనాభాలో శాతం |
| 1 | 1 | ఆది ఆంధ్ర | 2289 | 0.044 |
| 2 | 2 | ఆది ద్రావిడ | 651 | 0.012 |
| 3 | 3 | అనాముక్ | 17 | 0.0003 |
| 4 | 4 | అరే మాల | 1992 | 0.038 |
| 5 | 6 | అర్వ మాల | 8398 | 0.161 |
| 6 | 7 | బారికి | 83 | 0.002 |
| 7 | 11 | బ్యాగర, బ్యాగరి | 9672 | 0.185 |
| 8 | 13 | చలవాడి | 160 | 0.003 |
| 9 | 19 | ఢోర్ | 2146 | 0.041 |
| 10 | 22 | ఘాసి, హడ్డి, రెల్లి, చాచండీ | 84 | 0.002 |
| 11 | 24 | గోసంగి | 23351 | 0.447 |
| 12 | 25 | హోలేయా | 358 | 0.007 |
| 13 | 26 | హోలేయ దాసరి | 8482 | 0.163 |
| 14 | 30 | మాదాసి కురువ, మదారి కురువ | 3707 | 0.071 |
| 15 | 33 | మహార్ | 31938 | 0.612 |
| 16 | 34 | మాల, మాల అయ్యవార్ | 1527143 | 29.265 |
| 17 | 35 | మాల దాసరి | 6630 | 0.139 |
| 18 | 36 | మాల దాసు | 925 | 0.018 |
| 19 | 37 | మాల హన్నాయ్ | 37 | 0.001 |
| 20 | 38 | మాలజంగం | 3187 | 0.061 |
| 21 | 39 | మాల మస్తీ | 108 | 0.002 |
| 22 | 40 | మాలసాలే, నేతకాని | 133072 | 2.550 |
| 23 | 41 | మాల సన్యాసి | 162 | 0.003 |
| 24 | 48 | మిత అయ్యల్వార్ | 3118 | 0.060 |
| 25 | 50 | పాకీ, మోటీ, తోటీ | 947 | 0.018 |
| 26 | 53 | రెల్లి | 3025 | 0.058 |
| **మొత్తం** | | | **1771682** | **33.963** |

# అనుబంధం

| కేటగిరి | గ్రూప్ పేరు | కులాల సంఖ్య | జనాభాలో శాతం (2011 జనాభా లెక్కల ప్రకారం) | సిఫారసు చేసిన రిజర్వేషన్ శాతం |
|---|---|---|---|---|
| గ్రూప్ - I | సామాజికంగా, ఆర్థికంగా మరియు విద్యాపరంగా అత్యంత వెనుకబడిన/ పట్టించుకోని షెడ్యూల్డ్ కులాలు | 15 | 3.288 | 1 |
| గ్రూప్ - II | మధ్యస్తంగా లబ్ధి పొందిన షెడ్యూల్డ్ కులాలు | 18 | 62.748 | 9 |
| గ్రూప్ - III | మెరుగైన ప్రయోజనం పొందిన షెడ్యూల్డ్ కులాలు | 26 | 33.963 | 5 |
| **మొత్తం** | | **59** | **100** | **15** |

| గ్రూప్ – I | | | | |
|---|---|---|---|---|
| వరుస సంఖ్య | కులం | కులం పేరు | జనాభా | మొత్తం షెడ్యూల్డ్ కులాల జనాభాలో శాతం |
| 1 | 8 | బావురి | 127 | 0.002 |
| 2 | 9 | బేడా (బుడ్గ) జంగం | 1,11,710 | 2.141 |
| 3 | 12 | చచాటి | 125 | 0.002 |
| 4 | 17 | డక్కల్, డొక్కల్వార్ | 2558 | 0.049 |
| 5 | 27 | జగ్గలి | 2579 | 0.049 |
| 6 | 29 | కొలుపులవాండ్లు, పంబాడ, పంబండ, పంబాలా | 931 | 0.018 |
| 7 | 42 | మాంగ్ | 13260 | 0.254 |
| 8 | 43 | మాంగ్ గరోడి | 1392 | 0.027 |
| 9 | 44 | మన్నే | 29656 | 0.568 |
| 10 | 45 | మష్తి | 1246 | 0.024 |
| 11 | 46 | మాతంగి | 704 | 0.013 |
| 12 | 47 | మెహతర్ | 6973 | 0.134 |
| 13 | 49 | ముండాల | 212 | 0.004 |
| 14 | 55 | సంబన్ | 108 | 0.002 |
| 15 | 56 | సప్రు | 44 | 0.001 |
| **మొత్తం** | | | **171625** | **3.288** |